నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 26 నవంబర్ 2024 | పేజీలు 8

## సీఎం చంద్రబాబును కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీందర్ నాయుడు మాలేపాటి భాను, కంచర్ల కృష్ణ అమరావతిలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై వారు చర్చించినట్లు సమాచారం. మాలే పాటి బ్రదర్స్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మీ బాధ్యత నాది అని భరోసా కల్పించడంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఆనం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం జరగగా.. సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను మంత్రి మర్యాద పూర్వకంగా కలిశారు.



# క్రూజ్ టూరిజం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

- లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి
- సమాధానమిచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

దేశంలోని ఐల్యాండ్స్, తీర ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకుండా క్రూజ్ టూరిజాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం నుంచి ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన పలు ప్రశ్నలను కేంద్రం ముందుంచారు. అందులో భాగంగా క్రూజ్ టూరిజంపై ప్రశ్నలు వేశారు. క్రూజ్ టూరిజంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో దీని ప్రమోషన్ కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు, కార్యక్రమాలను వివరించాలని కోరారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. అలాగే క్రూజ్ టూరిజం అభివృద్ధిలో భాగంగా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, కార్యక్రమాల వివరాలు, 2024-25 బడ్జెట్లో క్రూజ్ టూరిజంకు సంబంధించి ప్రభుత్వం సరళమైన పన్ను విధానాన్ని ఏర్పాటు చేసిందా.. అని ప్రశ్నించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. క్రూజ్ టూరిజంతో సహా పర్యాటక ప్రాంతాలు, ఉత్పత్తుల అభివృద్ధి, ప్రచారం ప్రధానంగా సంబంధిత రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల బాధ్యత అని అన్నారు. దానితో పాటు పర్యాటక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా, వెబ్‌సైట్‌లతో సహా వివిధ మాధ్యమాల ద్వారా పర్యాటకాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో క్రూజ్ టూరిజం అభివృద్ధికి వీలు కల్పించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి, సమన్వయం కోసం అన్ని ప్రధాన ఓడరేవుల -మిగతా 2లో

## ప్రతి అర్జీని పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భూముల సర్వే, రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువ శాతంలో వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సమగ్ర జన గణనతోపాటు కుల గణన కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కేశన శంకర్రావు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ముత్తుకూరు మండలం నేలటూరు ఏపీ జెన్‌కో యాష్ పాండ్ బాధితులు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ.. బాధితులకు నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వింజమూరు మండలంలో భూ ఆక్రమణలు యదేచ్ఛగా జరుగుతున్నాయని, 200 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూములను ఒకే కుటుంబం రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకొని -మిగతా 2లో

# జగన్‌పై బురద జల్లే ప్రయత్నం

- సేకి, ఆదాని మధ్య జరిగిన దాన్ని జగన్ పై నింద వేయడం ఘోరం
- మీడియాతో మాజీ మంత్రి కాకాణి విమర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఆదాని విషయంలో జగన్‌పై బురద చల్లే ప్రయత్నం జరుగుతుందని, అయన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పట్లో కాంగ్రెస్‌తో కుమ్మక్కై జైల్లో పెట్టించారని పేర్కొన్నారు. లక్షల కోట్ల అవినీతి అంటూ అబద్దాలు చెప్పారని ఆరోపించారు. 2024 తర్వాత కూడా ఆవే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. సేకికి, ఆదానికి మధ్య జరిగిన దాన్ని జగన్‌పై నెట్టేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఒప్పందం కుదుర్చుకుంది సేకితో మాత్రమేనని, ఆదానితో ఒప్పందం కుదుర్చుకున్న దాఖలాలు లేవన్నారు. 2021 సెప్టెంబర్ 15న యూనిట్ 2.49 పైసలకే విద్యుత్ ఇస్తామని ఏపీ ప్రభుత్వానికి సేకి లేఖ రాసిందని, క్యాబినెట్ ఆమోదం కూడా తెలిపిందని పేర్కొన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని జగన్ నిర్ణయించారని చెప్పారు. 9 వేల మెగావాట్స్ విద్యుత్‌ని ఇస్తామని సేకి లేఖ రాసిందని, విద్యుత్ చార్జీలు కూడా తగ్గుతాయని ప్రభుత్వం భావించిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని, ఆదానితో ఒప్పందం జరగలేదని జగన్‌పై చేస్తున్న దుష్ప్రచారాలు ఆపాలని సూచించారు. -మిగతా 2లో

## చట్టపరంగా న్యాయం చేస్తాం..

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి**

**పోలీస్ గ్రీవెన్స్‌కు 77 ఫిర్యాదులు**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)లో 77 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి -మిగతా 2లో

# భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వాతావరణ శాఖ ప్రకటించిన తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది భారీ వర్షాలను సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాల ని సోమవారం కమిషనర్ సూర్య తేజ ఆదేశిం చారు. భారీ వర్షాలకు వరద నీరు రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లోని జనావాసాల్లోకి చేరకుండా అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు కావా ల్సిన ముందస్తు చర్యలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అన్ని విభాగాల ప్రభుత్వ అధికా రులను సమన్వయం చేసుకుంటూ ప్రజల జీవనా నికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించా లని సూచించారు. జెసిబి వాహనాలు, ట్రాక్టర్ల సహాయంతో నగర వ్యాప్తంగా డ్రైన్ కాలువల పూడికతీత, ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు పూడికతీత పనులను కొనసాగిస్తా మని చెప్పారు. నగర పాలక సంస్థ సూచించిన నిబంధనలను ఉల్లంఘించి మురుగు నీటి కాలవ లపై నిర్మించిన ర్యాంపులు, మెట్లు, ఇతర నిర్మా ణాలను తొలగిస్తామని కమిషనర్ తెలిపారు.

### స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్‌కు తెలియజేయండి

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రో ల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించా రు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్‌కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదు దారులు తమ సమస్యలను 9494018118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 లేదా 0861-2316777 హెల్ప్‌లైన్ నెంబర్లకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటలలోపు తెలియజేయాలని కోరారు. అందు కున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిష నర్ తెలిపారు. వివిధ మాధ్యమాల ద్వారా కంట్రోల్ సెంటర్‌కు గత వారంలో 69 ఫిర్యాదు లను అందుకున్నామని, వాటిలో 43 సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించామని కమిషనర్ వివరించారు. 26 ఫిర్యాదులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికా రులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా న్యాయం చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించాలని పోలీసు అధికారుల ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమ స్యలను తెలుసుకోవాలన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని.. వేదాయపాలెం పరిధికి చెందిన వ్యక్తికి ప్రముఖ బ్యాంక్‌లో పీవో ఉద్యోగం ఇప్పిస్తానని వేదాయపాలెంకు చెందిన బెనర్జీ అనే వ్యక్తి నమ్మించి, 25 లక్షలు నగదు తీసుకొని, ఉద్యోగం లేక, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, న్యాయం చేయాలని విలపి చగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. బెంగుళూరుకు చెందిన రూప్ కుమార్ అనే వ్యక్తికి పొలం వివాదంలో 5 సంవత్సరాలు కోర్టు జైలు శిక్ష విధించగా, ఆ కేసును రాజీ చేసు కోవాలని టి పిగూడూరు పరిధికి చెందిన వ్యక్తిని రూప్ కుమార్, అతని అనుచరులు బెదిరిస్తూ, ఇబ్బందులు పెడుతున్నారని, విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. మనుబోలు పరిధికి చెందిన వ్యక్తిని అతని కొడుకులు ఉదయ్ కిరణ్, సుబ్ర హ్మణ్యం అను వారు ఆస్తి కోసం వేధిస్తున్నారని, ఇంటి నుండి గెంటివేసి తలుపులు వేశారని, న్యాయం చేయాలని విలపించారు. నవాబ్‌పేట పరిధికి చెందిన మహిళ రెండవ కొడుకు ఉరేసు కొని మరణించారని, తన మరణంపై అనుమా నంగా ఉందని, లోతుగా దర్యాప్తు చేసి న్యాయం చేయాలని, నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వేదాయపాలెం పరిధికి చెందిన మహి ళను తన బావ ఇస్మాయెల్ ఫోన్ లో బెదిరిస్తూ, వేధిస్తున్నారని, తన వల్ల మా కుటుంబంలో వివాదాలు వస్తున్నాయని, విచారించి న్యాయం చేయాలన్నారు. ముత్తుకూరు పరిధికి చెందిన మహిళను అదే మండలానికి చెందిన సుధాకర్, తిరుపాలు, సుభరత్న అనేవాళ్ళు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి, కొట్టి గాయపరిచారని, ముత్తుకూరు స్టేషన్‌లో కేసు నమోదు అయిందని, ఇరువురికి పొలం వివాదం ఉన్నట్లు, విచారించి న్యాయం చేయాలన్నారు. బోగోలు పరిధికి చెంది న వృద్ధుని కొడుకులు ఆస్తి విషయమై వేధిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని, అదేవిధంగా కోవూరు పరిధికి చెందిన మహిళ భర్త చనిపోగా, పుట్టింటి లో ఉన్నట్లు, తన మేనమామ ఇంట్లో నుండి వెళ్ళిపోవాలని కొట్టినట్లు, ఖాళీ చేయాలని వేధిస్తున్నట్లు, విచారించి న్యాయం చేయాల న్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, డీటీసీ డిఎస్పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివా సులు రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐలు శ్రీనివా సులు రెడ్డి, వెంకటేశ్వరరావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తమ స్వాధీనంలో ఉంచుకుందని, అధికారులు ఎవరూ కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకొచ్చినట్లు అర్జీదారుడు గురిజాల భాస్కర్ తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 280 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ అర్జీలపై సానుకూలంగా స్పం దించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లావ్యవసాయ అధికారి సత్య వాణి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ అశోక్, గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరింటెండెంట్ ఇంజ నీర్ డి.వెంకటరమణ, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల హెచ్చరికతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి :

అల్పపీడనం ప్రభావం నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా అప్రమ త్తంగా ఉండాలని ఆయన చెప్పారు. జిల్లా అధికా రులు తమ సిబ్బందితో సహాయ చర్యల్లో పాల్గొ నటానికి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్0861-2331261కు ప్రజలు సహాయం కొరకు ఫోన్ చేయవచ్చునని తెలియజేశారు.

# జగన్‌పై బురద జల్లే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

2014-19 మధ్య యూనిట్ ధర రూ.6.90 పైసలకి చంద్రబాబు కొనుగోలు చేశారని వివరించారు. గతంలో తమ ప్రభుత్వం 2.49 పైసలకే ఒప్పందం చేసుకున్నామని, విద్యుత్ పంపిణీ వ్యవస్థను చంద్రబాబు నాశనం చేశారని ఆరోపించారు. 500 మెగావాట్స్ కోసం సెకి నుంచి చంద్రబాబు 4.50 పైసలు కొనుగోలు చేస్తే.. తాము తక్కువకే ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో 8848 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి.. విద్యుత్ రంగాన్ని సంక్షోభం లోకి నెట్టేశారని ఆరోపించారు. ఏపీ ఏర్పాటైన తరువాత.. కుదుర్చుకున్న ఒప్పందాల్లో తాము కుదుర్చుకున్న ఒప్పందం అతి తక్కువదని చెప్పారు. అతి తక్కువ ధరకే విద్యుత్ తీసుకొస్తే.. జగన్‌పై బురద చల్లుతున్నా రన్నారు. జగన్ తీసుకున్న ఈ ఒక్క నిర్ణయం వల్ల ఏపీకి ఏడాదికి 3750 కోట్లు మిగులుతుందని సూచించారు. ఒక పత్రిక వార్తలన్నీ టీడీపీ ఆఫీస్ నుంచే వస్తున్నట్టు చెప్పారు. బాలినేని తమకు మిత్రుడే.. జగన్ వల్లే అయన మంత్రి అయ్యారని గుర్తు చేసుకోవాలన్నారు. అసత్యాలు మాట్లాడతారని ఊహించలేదని, చంద్రబాబు, పవన్ మెప్పు కోసం అయన అలా మాట్లాడి ఉంటారని చెప్పారు. అందరి అభిప్రాయాలూ తీసుకుని జగన్ క్యాబినెట్ నిర్ణయాలు తీసుకునే వారని, వాసు మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఫైల్ సిస్టం ఉండేదన్నారు. మంత్రిగా అవకాశం ఇచ్చిన జగన్ మీద.. మంత్రిగా పని చేసిన ప్రభుత్వం మీద.. బురద చల్లడం దారుణమన్నారు. మంత్రుల కోసం టేబుల్ అజెండా కింద ఎన్నో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. మార్గదర్శి లాంటి అవినీతి పనులు చేసిన ఒక పత్రిక.. నీతి, నిజాయతీ గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబుకి అనుగుణంగానే ఒక పత్రిక వార్తలు రాస్తుందే తప్ప, ప్రజలకు నిజాలు చెప్పాలని రాయదన్నారు. చంద్రబాబు కోసం న్యాయస్థానాలను ఆ పత్రిక విమర్శిస్తుందన్నారు. ఆదానితో వైసీపీకి, జగన్‌కి ఎలాంటి సంబంధం లేదని, టీడీపీ నేతలు చెప్పేవన్నీ అబూత కల్పనలే అన్నారు.

# క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి ?

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులు, వాటాదారులతో పర్యాటక మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా క్రూజ్ టూరిజంపై టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ఏజెన్సీలకు సహాయం పథకం కింద క్రూజ్ టూరిజం, నదుల వెంబడి పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు పర్యాటక మంత్రిత్వ శాఖ సహాయాన్ని అందిస్తుందన్నారు. అదనంగా, పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశ్ దర్శన్ పథకం కింద కోస్టల్ సర్క్యూట్‌ను పదిహేను మేజర్ సర్క్యూట్లలో ఒకటిగా గుర్తించిందన్నారు. క్రూజ్ భారత్ మిషన్ 2024 సెప్టెంబర్లో ప్రారంభించబడిందన్నారు. అలాగే పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలో డిమాండ్ ఆధారిత శిక్షణా కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర బడ్జెట్ 2024-25 లో దేశీయ క్రూయిజ్ షిప్ కార్యకలాపాల కోసం ప్రత్యేక పన్నుల విధానాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు. దేశంలో అలాంటి నౌకలను నిర్వహించే సంబంధిత కంపెనీ నుండి స్వీకరించబడిన క్రూజ్ షిప్‌ల యాజమాన్యాలకు మినహాయింపు ఉంటుందన్నారు.

## రాజ్యాంగ దినోత్సవంపై

# అంబేద్కర్ సూక్ష్మ చిత్రం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సూక్ష్మచిత్రకారుడు సోమ పద్మార్తం సోమ వారం రాజ్యాంగం దినో త్సవంపై సూక్ష్మ చిత్రాన్ని వేశారు. రావి ఆకుపై తన కళా నైపుణ్యంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూక్ష్మ చిత్రాన్ని చిత్రీక రించారు. ప్రజాస్వా మ్యం, రాజ్యాంగం విలు వలపై విద్యార్థిని విద్యా ర్థులకు ప్రతి ఒక్కరు తెలియపరచాలని ఆయన సూచించారు.



# ధ్వంసం అవుతున్న ముత్తుకూరు రహదారులు

## నిద్రావస్థలో రోడ్లు భవనాలు శాఖ అధికారులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని రహదారులు భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసం అవుతున్నాయి. బొగ్గు ఆధారిత థర్మల్ కేంద్రాల బూడిదగుంటలు నుండి బూడిదను రవాణా చేసుకునేందుకు పలు కాంట్రాక్టు సంస్థలు రవాణా చేస్తున్నాయి. వందలాది వాహనాలు బయట ప్రాంతానికి తీసుకు వెళ్తున్నాయి. ఈ క్రమంలో థర్మల్ కేంద్రాల నుండి బయలుదేరిన వాహనాలు బ్రహ్మ దేవంసెంటర్ నుండి ముత్తుకూరు మీదుగా పంటపాలెం వరకు చేరి బైపాస్‌కు చేరుతున్నాయి. ఈ మార్గ మధ్యంలో రోడ్లు భవనాలు శాఖకు చెందిన రహదారిలో బల్కర్లు, టిప్పర్లు బూడిద నింపుకొని వెళ్తూ ఉండడం వల్ల రోడ్డు మార్గాలు దెబ్బతింటున్నాయి. ఇప్పటికే కప్పల దరువు, బలిజ పాలెం, సుబ్బారెడ్డి పాలెం, కోళ్ళమిట్ట, పంటపాలెం, పంచాంగం కండ్రిగ ప్రాంతాల వద్ద రోడ్డు దెబ్బతిని పోయింది. లోతైన గుంటలు ఏర్పడడం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతు న్నారు. కేవలం బూడిద లారీల వల్ల మాత్రమే ఈ రోడ్డు మరమ్మతులకు గురైంది. జాతీయ ప్రాజెక్టుల రోడ్ల నిర్మాణానికి ఈ బూడిదను రవాణా చేస్తుండడం వల్ల ఆర్ అండ్ బి రోడ్లు చిన్నాభిన్నమవుతున్నాయి. ప్రభుత్వ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు మార్గాన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బాగు చేశారు. బూడిద తీసుకెళు తున్న కాంట్రాక్టర్లు లక్షల లక్షల సంపాదిస్తుండగా కోట్లు ఖర్చుపెట్టిన రోడ్డు మార్గం దెబ్బతినిపోయింది. దీనికి తోడు ఈ వాహనాలు వచ్చేటప్పుడు ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కూడా ఓ మహిళ చనిపోయింది. బూడిద కాలుష్యం వల్ల ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. రోడ్లు దెబ్బతినిపోవడం, కాలుష్యంలో ప్రజలు పడుతున్న బాధలు చెప్పలేకుండా ఉన్నాయి. ఎప్పటికైనా అధికారులు స్పందించి వాహనాల మూలంగా ఏర్పడిన గుంటలను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్‌వైకే, పీహెచ్‌పీ సెటెన్నెల్ ఆధ్వర్యంలో అమ్మపేరు మీద ఒక మొక్క




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువకేంద్ర, నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'అమ్మ పేరు మీద ఒక మొక్క నాటండి కార్యక్రమం' వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల (తాతయ్య బడి) నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5.2024 సందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద మొక్క నాటమని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని వెంగళరావు నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీభారతి మొక్కను నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సెటెన్నెల్ సీఈవో బి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద మొక్క నాటాలని, వాటిని కాపాడుకోవాలని తెలియజేశారు. జిల్లా యువజన అధికారి ఎ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నిప్పు, వాతావరణంను సమగ్రంగా కాపాడుకున్నప్పుడే మనుగడ సాగించగలమని, ఈ దిశగా మనందరం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం భూషణ్ కుమార్, సెటెన్నెల్ సిబ్బంది, ఎన్‌వైకే సిబ్బంది పాల్గొన్నారు.

# 80మంది దివ్యాంగులను ఎంపిక చేసిన ఎంపీడీఓ




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాలు సర్వే క్యాంపు కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని పలు విషయాలను సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసేందుకు సన్నహాలు చేస్తున్నామన్నారు. అర్హులను ఎంపిక చేసి దానిపై సోమవారం క్యాంప్ నిర్వహించామని చెప్పారు. దివ్యాంగులతో పాటు, వయోవృద్ధులకు కూడా వీల్ చైర్స్, మూడు చక్రాల బండ్లు వంటి పంపిణీ చేస్తారన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిఆర్పి జిల్లా అధికారి రాకేష్, రఘు మాట్లాడుతూ.. వెంకటాచలం వద్ద ఉన్న దివ్యాంగుల పునరావస కేంద్రం వద్ద అన్ని రకాల అంగవైకల్యం కలిగిన వారికి ఉపశమనం కలిగించేందుకు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ.. నేడు మొత్తం 80 మంది క్యాంపులో పాల్గొన్నారని చెప్పారు. ఈ క్యాంపులో 18 మందికి వీల్ చైర్స్, ఐదు మందికి వాకర్స్, 20 మందికి బ్యాటరీ మూడు చక్రాల బండ్లు, 30 మందికి వినికిడి యంత్రాలు, నాలుగు మందికి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, పదిమందికి మూడు చక్రాల బండ్లను పంపిణీ చేశామని చెప్పారు.

# అర్హులందరికీ పీఎంఏవై పథకం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పీఎంఏవై స్కీం ద్వారా నూతన గృహ నిర్మాణానికి, అర్హులైన వారు మీ పరిధిలో ఉన్న సచివాలయంలో అప్లై చేయవలసిందిగా ఎంపీడీవో నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వంత గృహ నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎంఏవై స్కీమ్ ద్వారా నూతన గృహ నిర్మాణం కొరకు ఆసక్తి కలిగిన అర్హులందరూ మీ బయోమెట్రిక్ ఆధార్‌లో అప్డేట్ చేసి అవసరం అయిన డాక్యుమెంట్ జెరాక్స్ కాపీలను మీ గ్రామ సచివాలయం పరిధిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పీఎంఏవై 2.0 రిజిస్ట్రేషన్ చేయడానికి అవసరమైన పత్రాలు రేషన్ కార్డు, పాన్ కార్డ్, ఆదాయ ధృవీకరణ పత్రం, జీవిత భాగస్వామి పేరు, అధార్ ప్రస్తుత చిరునామా, లబ్ధిదారుని సంతకం, తల్లి వివరాలు, తండ్రి వివరాలు కావాలని అన్నారు.

## వంద శాతం రికవరీ సాధించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్త్రీనిధి, పొదుపు రుణాలకు సంబంధించి వంద శాతం రికవరీ సాధించేలా చర్యలు చేపట్టాలని ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఈసీ సభ్యులు, వీవోఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రుణాలు తీసుకొన్న వారు సకాలంలో తిరిగి చెల్లించేలా చూడాలన్నారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను అధిగమిం చాలన్నారు. జాతీయ లింగ వివక్ష వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనం తరం లింగవివక్షపై సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాసులు, అనిల్ కుమార్, రత్నక మార్, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పల్లవు మెల్కిరోషన్ సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కృష్ణచైతన్య ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా పని చేస్తున్నారు. ఆయన స్థానంలో నెల్లూరు రిజిస్టర్ కార్యాల య ఆడిట్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న మెల్కిరోషన్ను ఇక్కడికి బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## వైభవంగా సహస్ర జ్యోతిర్లింగార్చన కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం నాల్గో సోమవారం సందర్భంగా పరమేశ్వరునికి మహాభిషేకం, సహస్ర జ్యోతిర్లింగార్చన సహిత జ్వాలాతోరణ కార్యక్రమాలను అర్చకులు మురళీశర్మ, ప్రసాదశర్మలు వైభవంగా చేపట్టారు. ఆలయ ఆవరణలో భక్తులు భక్తిశ్రద్ధలతో దీపాలను వెలగించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎన్‌పీసీఐ కొత్త అకౌంట్ చేయడంపై అవగాహన



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** కలెక్టర్ ఆదేశాల అనుసారం శ్రీ పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో ఈనెల 26, 27 తేదీల లో ఎన్‌పీసీఐ కొత్త అకౌంట్లు తెరు చుటకు గాను పోస్టల్ ఉద్యోగుల సమక్షంలో అన్ని సచివా లయాలలో అనుబంధంలో చూపిన తేదీలలో ఈ కార్యక్రమం నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎన్‌పీసీఐ ఖాతా ఓపెన్ చేయువారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జెరాక్సు, ఫోటో ఒకటి, ఓటీపీ వచ్చే ఫోన్‌ను, రూ.200 నగదు తేవలసి ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ ఖాతాను తెరిచేలా వెల్ఫేర్ అసిస్టెంట్లను కోరడమైనది. ప్రతి సచివాలయం సిబ్బంది, ఈ విష యాన్ని ప్రజలకుతెలిపి ఎక్కువ మంది ఎన్‌పీసీఐ అకౌంట్స్‌పై అవగాహన కల్పిస్తూ మండల ప్రజల ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ఉపయోగించు కొనేటట్లు చూడాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

## తప్పకుండా తమ ఇంటిని మ్యాపింగ్ చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలు తమ సచివాలయ పరిధిలోని నిర్వ హిస్తున్న హౌస్ హోల్డ్ సర్వేనందు తమ ఇంటిని మ్యాపింగ్ చేసుకోవాలని, హౌస్ హోల్డ్ సర్వే ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలతో పాటు నగరపాలక సంస్థ సచివాలయంలో యందు అందుబాటులో గల సాధారణ సేవలను అదేవిధంగా అవసర మైన వారు ఇసుక బుకింగ్ చేసుకొనుటకు, వివిధ సేవలు పొందడానికి ఈ హౌస్ హోల్డ్ సర్వే దోహదపడుతుందని అందుచేత ప్రతి ఇల్లు కూడా కచ్చితంగా హౌస్ హోల్డ్ సర్వేకి సహకరించి తమ ఇంటి వివరాలు అందజేసి జియో టాకింగ్ చేసుకున్నవలసిందిగా కమిషనర్ సూర్యతేజ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నిర్భయంగా వ్యాపారాలు చేసుకోండి : ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణ వ్యాపారస్తులు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడ వ్యాపారులు చేసుకొని కుటుంబాలు పోషించుకునే వారికి కావలి శాసనసభ్యులు అండగా ఉంటానని భరోసా కల్పించారు. గత ప్రభుత్వంలో ఎక్కడ నుంచో వచ్చి వ్యాపారాలు చేసుకుంటూ కొంతమందికి జీవన ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీసీ బస్టాండు రూరల్ ప్రాంతంలో ఉన్న రెండు ఎకరాల భూమిని లీజుకు తీసుకొని అక్కడ ఒక కారిడార్ లాగా వ్యాపార సంస్థలు ప్రారంభించాలని కేరళ రాష్ట్రం కు సంబంధించిన ఇక్కడ పెట్టుబడులు పెట్టి కొంతమందికి జీవన ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ ఒక మంచి కార్యక్రమాన్ని తలపెట్టారు అయితే గత ప్రభుత్వంలో మున్సిపల్ అధికారులను పంపించి అక్కడ వేసి ఉన్న పిల్లర్లును ధ్వంసం చేయడం అనేక విధాలుగా వారిని ఇబ్బంది పెట్టడం జరిగింది. అయితే వారు ఆ ప్రభుత్వం పోయేంతవరకు కూడా ఆ ప్రదేశంలో ఆర్టీసీ యాజమాన్యానికి బాడుగులు కడుతూ అభివృద్ధి చేయకుండా అలాగే ఉంచారు. అయితే నూతన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని కేరళ వాసులు వారిని కలిసి తమ సమస్యలు చెప్పుకోవడం జరిగింది. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి స్పందించి, మాట్లాడుతూ సంతోషంగా వ్యాపారాలు చేసుకొని పదిమందికి మేలుకు కరంగా ఉండాలని దానికి నేను ఎంతవరకైనా సహకరిస్తానని



ఎక్కడ కూడా ఎవరి వలనైనా ఇబ్బంది కలిగినచో నాకు తెలియజేస్తే నేను మీకు అండగా ఉంటానని ఎవరికి కూడా భయపడాల్సిన అవసరం లేదని చేసే వ్యాపారం న్యాయబద్ధంగాను ఉండాలని తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణ ప్రజలకి ఎక్కడ కూడా ఇబ్బందులు కలగచేయకుండా వినియోగదారులకు గౌరవాన్ని ఇచ్చి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం కేరళవాసుల ముజీర్, శ్యాము వారి మిత్రబృందం సంతోషాన్ని వ్యక్తం చేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# సాగునీటి కాలువల ప్రత్యేక దృష్టి పెట్టిన సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో, కూటమిపాలనలో రైతాంగానికి అవసరమైన ప్రధాన పారుదల కాలువలు, స్థానిక రైతుల సహాయ సహకారాలతో పూడికలు తీయడంతో రైతాంగం ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలుగుదేశం క్రియాశీలక యువనేత మొగలిగుంట పోతన పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సౌత్ ఆములూరు, నీటి సంఘ పరిధిలోని ముంగలదొరువు కాలువ పనుల పరిస్థితిని వివరించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో, రైతాంగం కాలువలు పూడిక తీయకపోవడంతో అనేక ఇబ్బందులు పడినట్లు పోతన మీడియాకు తెలిపారు, కూటమిపాలన రావడంతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గంలోని కాలువలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో, మా రైతాంగం సుభిక్షంగా ఉన్నట్లు తెలిపారు. మాజీ మంత్రి కాకాణి సోమిరెడ్డిపై అనవసర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ముంగలదొరువు పొలాల మార్గంలోని డొంక రహదారి గొల్ల నారయ్య, పొలాల నుంచి, కోనేటి నరసింహారావు, పొలాల వరకుగ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఎస్.రమేష్, డి.సురేంద్ర, కోనేటి వాసు, యామాలయ్య, దగ్గు మహేష్, కోనేటి సిద్దయ్య తదితరులు ఉన్నారు.

# జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ : ఏపీఎం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న వెలుగు కార్యాలయం నుండి రాంనగర్ గేట్ సెంటర్ వరకు జెండర్ ఆధారత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం చిన్నయ్య మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఒకే స్వరములో వినిపించామన్నారు. ఈ ప్రచారం దేశమంతా జరిగే కార్యక్రమం నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు సంఘాల ద్వారా అవగాహన నిర్వహిస్తామన్నారు. ఈ జనరల్ ప్రచారం కోసం కూతురు కొడుకు అనే భేదం లేకుండా ఇద్దర్నీ సమానంగా చూడడం, మహిళపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు జరుగుతున్న చట్టాల మీద అవగాహన కల్పించడం మహిళలపై జరుగుతున్న వివిధ రకాల విపక్షకులకు, హింసలకు గురికాకుండా ఉండేవిధంగా అందరూ పూర్తి బాధ్యత




వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, వెలుగు సీసీలు, ఈవో పలు గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురంలో నాడు ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ సిద్దేశ్వర స్వామి 4వ కార్తిక సోమవారం కావడంతో కోనలో భక్తులతో పోటెత్తింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు దేగ రమణయ్య తెలియజేశారు. అలాగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కమిటీ నెంబర్లను, వలంటీర్లను, పోలీసు వారిని ఏర్పాటు చేశామని, అదేవిధంగా వచ్చేటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అంతేకాకుండా సోమవారం సాయంత్రం శ్రీ సిద్దేశ్వర స్వామి గ్రామ మహోత్సవాన్ని సైదాపురం యందు ఘనంగా ఊరేగింపుతో శ్రీ సిద్దేశ్వర స్వామి వస్తారని భక్తులు సహకరించేలా ఉండాలని స్వామివారి తీర్థప్రసాదాలు సేకరించవల సిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## జర్నలిస్టు నారాయణను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన జర్నలిస్ట్ బొగ్గవరపు నారాయణకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడి కావలి పట్టణంలోని రామస్వామి వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వైద్యశాలకు వెళ్లి నారాయణను పరామర్శించారు. గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని నారాయణకు తెలిపారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతి సందర్భంగా 'అన్న సంతర్పణ కార్యక్రమం' 13-11-2024 శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి సందర్భంగా వర్షాల కారణంగా వాయిదా పడిన అన్నసంతర్పణ కార్యక్రమంను కార్తీకమాసం చివరి సోమవారం రోజున నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్ పేట కూడలి నందు సుమారు 500 మంది నిరుపేదలకు అన్న సంతర్పణ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం నెల్లూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ కందుకూరు చంగయ్య ఆచారి ఆధ్వర్యంలో కందుకూరు జనార్ధన్ ఆచారి ఉదయగిరి దయాకర్ ఆచారి, ఉర్లగంటి మురళి ఆచారి, ఆదోని సునీల్, విక్రమ్ ఆచార్లు, ధర్మవరం శ్రీనివాసులు ఆచారి, పచ్చపాల శ్రావణ కుమార్ ఆచారి, చెరుకుపల్లి భార్గవ్ రెడ్డి, ఇందుకూరు జనార్దన్ ఆచారి, పులివర్తి వెంకట కృష్ణయ్య ఆచారి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భక్త బృందం వారి సమక్షంలో నిర్వహించారు.

## అయ్యప్ప పడిపూజకు భక్తులకు ఆహ్వానం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం యందు బుధవారం 27-11-2024 అయ్యప్ప గ్రామ పడిపూజ సైదాపురం అయ్యప్ప గుడి యందు జరుగును భక్తులు అయ్యప్పలుకు అందరూ కూడా సమూహంగా స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు సేకరించవలసిందిగా కోరుతున్నామన్నారు.

## గులాబీ శారీ తెలుగు వర్షన్ ఆల్బమ్ విడుదల



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గులాబి శారీ తెలుగు వర్షన్ ఆల్బమ్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ఆల్బమ్ విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హీరో ఇమ్రాన్, హీరోయిన్ వర్షిత, జహీర్, వెంకట్, రేహాన్, 41వ డివిజన్ మహిళా నేత గౌసియా, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ పై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మండల కేంద్రమైన సైదాపురంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై కార్యకర్తలు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టి.. గత ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ మీద 3వేల కోట్ల పైగా దోచుకోవడం జరిగింది. దీనిపైన విచారణ జరిపిస్తాం ప్రతి రూపాయి కట్టిస్తామని, ఎవరైతే అక్రమ మైనింగ్ ఎవరు చేసినారో వాళ్ళందరి పేర్లు కూడా రెడ్ బుక్‌లో రాసుకున్నామని.. ఆనాడు మంత్రి లోకేష్ చెప్పడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంట శ్రీనివాసరెడ్డి గుర్తు చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అవుతున్నప్పటికీ ఎవరిపైనైనా చర్యలు తీసుకోవడం జరిగిందా అని ప్రశ్నించారు. సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్‌కు పునాదిరాయి చేసినటువంటి ఎవరైనా ఉన్నారంటే అది తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్, నెల్లూరు నుంచి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ ప్రధాన కీలక పాత్ర పోషిస్తున్నారని వాళ్ళిద్దరూ సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ అవినీతి చేయడంలో ప్రధాన పాత్ర ఉందని మండల ప్రజలు అయినటువంటి వారు ఏ ఒక్కరు కూడా ఒక్క రూపాయి సంపాదించుకున్న పరిస్థితులు ఉన్నాయా అని బాగుపడిన దాకా లేవని కూటమి నాయకులు దాచుకోవడం దోచుకోవడంతోనే సరిపోయిందని కాంగ్రెస్ నాయకుడు పంట శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని ప్రతి రూపాయి కూడా అవినీతి సొమ్మును రాబడతామని సీఎం చంద్రబాబు నాయుడు ఆనాడు తెలిపారని గుర్తు చేశారు. అయితే ఇప్పటికీ దానిపై ఎటువంటి చర్యులు తీసుకోకపోగ మళ్లీ యధావిధిగా అక్రమ మైనింగ్ ప్రోత్సహిస్తున్నారని, అదేవిధంగా డంపింగ్ యార్డ్‌లో ఉన్నటువంటి కోట్లాది రూపాయల క్వారీ రాయి ఏమైందని అడుగుతూ కాకులు ఎత్తుకుపోయాయా లేకపోతే మైనింగ్ అధికారులు తీసుకెళ్ళారా లేక భూకంపం వచ్చి భూగర్భంలోకి వెళ్ళిపోయిందా అని పత్రిక పూర్వకంగా తెలియజేస్తూ వీటన్నిటిని కూడా గమనించి తెలుగుదేశంలో ఉన్నటువంటి పెద్దలు ఎవరైతే ఉన్నారో వారందరిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకుండా మైనింగ్‌ను ప్రోత్సహించినట్లయితే కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతిసారి ధర్నా చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దక్కిలి కృష్ణ మోహన్, పూల చంద్రశేఖర్, మురారి కృష్ణయ్య, సుబ్బరామ రాజు, బ్రహ్మయ్య, సుమంత్, పెంచలయ్య, లక్కినేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ‘సమస్య మీది-పరిష్కారం అధికారులది’

# కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టడానికి నూతనంగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న తహసిల్దార్లని ప్రభుత్వం సాధారణ బదిలీల్లో నిర్వహించడం సహజం. ఇలా ఎంతోమంది తహసిల్దార్‌లు రావడం క్రింది సిబ్బంది చూడడం, సిబ్బంది అయితే ప్రస్తుత తహసిల్దార్ గతంలో వారి కంటే దానికి భిన్నంగా ఉండడం కింది స్థాయి సిబ్బందికి కొంత ఆశ్చర్యాన్ని కలిగించడం విశేషం. ఎందుకంటే ప్రస్తుత పనిచేయుచున్న తహసిల్దార్ నిరంతరం తమ దగ్గరికి ఎన్నో సమస్యలతో ప్రజలు వస్తుంటారని వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, అంతేకాకుండా తన పరిధిలో ఉండే సమస్యలు ఏమైనా ఉంటే అప్పటి అప్పుడే క్రింది సిబ్బందిని పిలిపించి ఆ సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని ప్రస్తుత తాసిల్దారు సమస్యను పరిష్కరిస్తున్నారు. అయితే ప్రతి సోమవారం ఒక వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ‘సమస్య ప్రజలది- పరిష్కారం మాది’ ఈ అవకాశాన్ని ప్రజలు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేలో సద్వినియోగం చేసుకోవాలని కావలి పట్టణ మరియు నియోజకవర్గ ప్రాంతాల ప్రజలకు ఒక సందేశాన్ని పంపడం, ప్రజలు ఇది విని సంతోషించి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడంమే కాకుండా స్పందించి సమస్యల పరిష్కారానికి కావలి తహసిల్దార్ దగ్గరికి రావడం ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఆయన పనిచేయడం విశేషం.

# అనుమతి లేని రెండు విగ్రహాలను తొలగించాలి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జనసేన నాయకులు అనుమతులు లేని విగ్రహాలను తొలగించాలని సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో ఆనాటి ఎమ్మెల్యే మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అనుమతులు లేకుండా పొదలకూరు టౌన్ నందు రెండు విగ్రహాలను ఒకటి కాల్వపైన రెండవది సంఘం రోడ్‌లో నిర్మించారు. వాటిని వెంటనే తొలగించాలని మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవోకి వినతిపత్రం రూపంలో ఎన్డీఏ కూటమి తరపున ఇవ్వడం జరిగింది. హైకోర్టు ఇచ్చిన జీవో ప్రకారం ఎక్కడైనా విగ్రహాలని నిర్మించేటప్పుడు ఖచ్చితంగా పర్మిషన్ ఉండాలా అలా పర్మిషన్ తీసుకోని తరుణంలో వాటిని ప్రభుత్వపరంగా వెంటనే తొలగించే హక్కు ప్రభుత్వం యంత్రాంగానికి ఉంటుంది కాబట్టి కూటమి తరపున మేము ఒకటే కోరుతున్నాం అక్రమంగా కాల్వపైన నిర్మించడం ఎంతవరకు సబబు అధికార గర్వంతో ఆనాడు వైసిపి నాయకులు వాళ్ల ఇష్టానుసారంగా విగ్రహాలను పెట్టడం జరిగింది నేడు కూటమి ప్రభుత్వం ఇటువంటివి ప్రోత్సహించదు ప్రభుత్వపరంగా అధికారికంగా వాటిని తొలగించేంతవరకు ఒప్పుకునే ప్రసక్తే లేదు. కాకాని రమణారెడ్డి స్వతంత్ర సమరయోధుడా లేక ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహారదీక్ష ఏమైన చేశాడా లేకపోతే పొదలకూరు మండల పేద ప్రజలకి సొంత భూములను ఏమైనా పంచి ఇచ్చాడా. ఏమి చేస్తే ఆయన రెండు విగ్రహాలు పొదలకూరు టౌన్‌లో పెట్టారు దీనికి సమాధానం చెప్పాలి. విగ్రహాలు పూర్తిగా తొలగించేంతవరకు కూటమి ప్రభుత్వం ఒప్పుకునే ప్రసక్తే లేదు. ఈ కార్యక్రమంలో నరదాసు రవి, బండి మనోజ్, కొమ్మల ప్రసాద్, పెంచలయ్య, ప్రవీణ్, గిరీష్, ఆనంద్, మధు, మహేంద్ర, చిన్న, భార్గవ్, చైతన్య వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ అధ్యాపకులచే ఏఐ బుక్ పబ్లికేషన్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఇమేజ్ అనాలసిస్” అనే పేరుతో బుక్కును పబ్లిష్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వి.పవన్ కుమార్, కే.రమేష్, ఏ.నందిని, సిహెచ్. లారెన్స్ ధీరజ్ కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఇమేజ్ అనాలసిస్ పేరుతో బీటెక్ కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడేందుకు బుక్కును పబ్లిష్ చేశారు. ఈ బుక్‌ను ది ఇన్స్టిట్యూట్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సమస్త వారి సహాయంతో ప్రింట్ చేసినట్లు తెలిపారు. ఈ బుక్ నందు లేటెస్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద వచ్చినటువంటి ఫ్యూచర్స్ కవర్ చేస్తూ బుక్కు పబ్లిష్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొని బుక్‌ను రిలీజ్ చేశారు.

# జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుండి జెండర్ ఆధారత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఒకే స్వరములో వినిపించామన్నారు. ఈ ప్రచారం దేశమంతా జరిగే కార్యక్రమం నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు సంఘాల ద్వారా అవగాహన నిర్వహిస్తామన్నారు. ఈ జనరల్ ప్రచారం కోసం కూతురు కొడుకు అనే భేదం లేకుండా ఇద్దర్నీ సమానంగా చూడడం, మహిళపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు జరుగుతున్న చట్టాల మీద అవగాహన కల్పించడం మహిళలపై జరుగుతున్న వివిధ రకాల విపక్షకులకు మరియు హింసలకు గురికాకుండా ఉండేవిధంగా అందరూ పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రోస్ మేరీ, ఐసిడిఎస్ సిడిపిఓ కే.లక్ష్మీదేవి, అంగన్వాడి సూపర్వైజర్లు, వెలుగు సీసీలు, వివోలు పలు గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చెవిటి మిషన్ పంపిణీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలో రాజేంద్రనగర్ ప్రాంతంలో (కుక్కల గుంట) బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో కొరడా వీధికి చెందిన మైనార్టీ సోదరుడు షేక్ ఖలీల్ అనే వ్యక్తికి గత కొంతకాలంగా చెవులు వినక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అతనికి సుమారు 25వేలు విలువచేసే ఓటికాన్ స్పిట్ జెస్ట్ (వినికిడి మిషన్)ను స్థానిక బిజెపి కార్యకర్తల సమక్షంలో పంపిణీ చేశారు. స్థానిక నిరుపేదలకు (తెల్లరేషన్ కార్డు) ఎవరికైనా వినికిడి సమస్య ఉన్నవారికి ఉచితంగా హీరింగ్ మిషన్స్ బీజేపీ పార్టీ నేతృత్వంలో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఖాదర్, పెంచలయ్య, హేమంత్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని త్వరితగతిన అభివృద్ధి చేస్తాం

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెల్లడి



**కావలి, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నివేశ స్థలం మంజూరు చేయించి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి అభివృద్ధిపై స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతంపలికారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం ముగిసిన తర్వాత ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో నివాసం వుంటూ, ఓటు హక్కు కలిగి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు నీవేశా స్థలం కోసం ఆన్‌లైన్‌లో లో దర ఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తేదీ లోపల మున్సిపల్ కార్యాలయంలో నివాస స్థలం, కాలనీ కోసం దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులన్నీ త్వరలోనే ప్రారంభించి, పూర్తి చేస్తామని తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం నాయకుడు గా కాకుండా సేవకుడుగా సేవ చేస్తానని తెలిపారు. నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడపడానికి నిరంతరం కృషి చేస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జనసేన పట్టణ అధ్యక్షులు పోబ్బా సాయి విఠల్, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# బాల్య వివాహాలు నేరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు నేరమని ప్రభుత్వ అధికారులు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మహిళా సాధికారత బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం జరిగింది. స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచన మేరకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం గురించి తెలియజేశారు. బేటి బచావో బేటి పడావో, బాల్య వివాహాలు అరికట్టడం, బ్యాడ్ టచ్,గుడ్ టచ్, రక్తహీనత మెన్స్ట్రువల్ హైజెన్, లాభాలు, సూచనలు తదితర అంశాలను విద్యార్థులకు తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలకు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, 1098, 181, 112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరం లోపు కాపు భవనాన్ని నిర్మిస్తాం

## కావలి శాసనసభ్యులు కావ్య వెల్లడి



**కావలి, మేజన్‌న్యూస్ :** ఒక సంవత్సరం లోపు కాపు భవనాన్ని నిర్మిస్తానని, భవన నిర్మాణానికి రూ.25లక్షలు ఆర్థిక సహాయం చేస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ సమీపంలో ఒక కల్యాణ మండపంలో జరిగిన కాపుల కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఘనంగా ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నేను విజయం సాధించడానికి కాపులు విశేషంగా కృషి చేశారని తెలిపారు. నీతి, నిజాయితీ, ధైర్యం, పట్టుదలకు కాపులు ప్రతీక అని అన్నారు. కావలి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కావలిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాపు నాయకులు, కాపులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో కార్తీక మాసం వేడుక..



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకిలోని శ్రీ శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసంకు చివరి కార్తీక సోమవారం సందర్భంగా అర్చకులు సతీష్ శర్మ ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకములు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దీపారాధనలు, వెలిగించి శివాలయ ప్రాంగణం మారు మోగింది, గీతారాధన చేసి అనంతరం ప్రసాదం స్వీకరించి ఉపవాసం విరమించడం జరిగింది. దేవస్థానం కొచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పించారు.

# టీడీపీ హయాంలోనే వ్యవసాయ రంగం అభివృద్ధి

## టీడీపీ నాయకులు దండు శ్రీనివాసులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిందని పిడతా పోలూరు గ్రామపంచాయతీ అధికార పార్టీ నాయ కులు, నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివా సులు అన్నారు. సోమవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవసాయ రంగా న్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. సాగునీటి కాలువలు అభివృద్ధి చేయకపోగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. చెరువులు దోపిడీ జరిగిందని అధికార పార్టీ నాయకులు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం త్వరలోనే సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహణ చేయబోతుందని ఈ విషయంలో తాము సంతోషంగా ఉన్నామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల విధానాన్ని ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంఘాల వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలియజేశారు. నీటి వనరులు వినియోగం సక్రమంగా ఉంటుందని అదేవిధంగా కాలువలు అభివృద్ధి చెందుతాయని టిడిపి నాయకులు తెలిపారు.

# ఆయుష్మాన్ భారత్ సర్వర్ వేగవంతం చేయండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం 70 సంవత్సరాలు పైబడిన వృద్ధుల కోసం వారి ఆరోగ్యం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కారులను ప్రజలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలంటే ఆ యొక్క కార్డులు ఇంటర్‌నెట్‌లో రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సర్వర్‌ను వేగవంతం చేసి పేదలకు వృద్ధులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల రూపాయలను ఉపయోగించుకోలేకపోతున్నారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ సోమవారం జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముని సురేష్ రాములు, సుందర్రాజన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో కార్తీక మాసం వేడుక



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కార్తీక మాసమునకు సంబంధించి తేదీ 25న ఆఖరి కార్తీక సోమవారం సందర్భంగా ఉదయం స్వామి అమ్మవారికి రుద్రాభిషేకాలు అనంతరం అన్నాభిషేకం చేయుట జరిగింది. అన్నాభిషేకం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించుట జరిగింది. సాయంత్రం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి గీతారాధన చేసి అనంతరం ప్రసాదం స్వీకరించి ఉపవాసం విరమించడం జరిగింది. దేవస్థానంకు వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి శ్రీ కోవూరు జనార్దన్ రెడ్డి పాల్గొని దగ్గరుండి అన్ని పర్యవేక్షించినారు.

# బిట్రగుంట రైల్వే అభివృద్ధికి సహకరించాలి : అళహరి సుధాకర్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంటలో రైల్వే సంబంధించిన వందల ఎకరాల భూమిలో జంగిల్ క్లియరెన్స్‌కు కావలి నియోజకవర్గ జన సేన పార్టీ ఇంచార్జీ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన, బిజెపి నాయకులతో, రైల్వే డిపార్ట్మెంట్ ఐఓ డబ్ల్యు ఆఫీసర్‌తో కలిసి బోగోలు తహసిల్దార్‌కు జంగిల్ క్లియరెన్స్‌కు రెవిన్యూ సహకారం అవసరమై రైల్వే డిపార్ట్మెంట్ ఐఓడబ్ల్యు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన ఊరు బిట్రగుంట అని వందల ఎకరాల రైల్వే భూమి ఇప్పుడు చెట్లు పొదలతో నిండి పోయి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిసి జంగిల్ క్లియరెన్స్ కోసం అటవీ శాఖ అనుమంతులకు గాను రైల్వే డిపార్ట్మెంట్ ఆఫీసర్ ద్వారా తహసిల్దార్‌కు సర్వే నంబర్ అప్రూవల్‌కు లెటర్ అందజేసినట్లు తెలిపారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతితో త్వరలో రైల్వే వారు జంగల్ క్లియరెన్స్ కార్యక్రమం తద్వారా రైల్వేకి సంబంధించిన వందల ఎకరాలు భూమిని క్లియర్ చేసే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ద్వారా ఢిల్లీ పెద్దలతో చర్చించి వందనాలు ఎకరాలను రైల్వే పరమైన ఫ్యాకరీలు నిర్మించే విధంగా చర్యలు తెచ్చి యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించేలా నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో జనసేన బోగోలు మండల అధ్యక్షుడు వెంకటేష్ తిరుమలశెట్టి, నూకసాని శ్రీనివాస యాదవ్ (బీజేపీ పార్టీ బోగోలు మండల అధ్యక్షులు) పసుపులేటి భాస్కర్, గోవిందా రాజులు, విజయ్ కుమార్, రాజన్న బీజేపీ నాయకులు, జనసేన నాయకులు కాలేబు, ఐటి కో ఆర్డినేటర్ బాలు, అగస్టిన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చివరి కార్తీక సోమవారం.. పోటెత్తిన భక్తులు..





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమపవిత్రమైన మాసం ఇది. ఈ రోజు కొన్ని రకాల పనులు చేయడం వల్ల భక్తులకు సిరి సంపదలు, విద్య, ఆరోగ్యం, సంతోషం కలుగుతాయని నమ్ముతారు. శివుడిని ఆరాధిస్తే ఆయన అనుగ్రహం పొంది సకల పాపాలు తొలగిపోయి అదృష్టం కలిసివస్తుందని విశ్వాసంతో పొద్దున నుంచి భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. కార్తీక మాసం చివరి కార్తీక సోమవారం అయినందున భక్తులు తెల్లవరుజామున నుండే శైవ క్షేత్రములకు బారులు తీరారు. శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. భక్తులు నదీ తీరాన దీపాలు వదిలారు. శివుని ఆరాధనకు చాలా ప్రత్యేకమైన రోజు గనుక తెల్లవారు నుండి శివుని దర్శించి అభిషేకములు చేసి భకతిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో శివునిని కొలిచి మాంగళ్య భాగ్యం చేకూరాలని స్వామిని ప్రార్థించారు. ఇంకా చెప్పాలంటే ఈ సోమవారాల్లో శైవభక్తులు నిష్ఠనియమాలతో శివుని ఆరాదించారు. దీపాలను దానం చేయడం కూడా కార్తీక మాసంలో జరిగే శుభ కార్యాలు, పండగలు. కార్తీక మాసం ముఖ్యంగా శివుడి, విష్ణువు, లక్ష్మీ దేవిల పూజలు అంకితం చేయబడిందని పురాణాలు చెబుతున్నాయి. కనుక భక్తులు తమకు శుభములు కలగాలని దీపాలను దానం చేశారు.శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర దేవస్థానం నందు భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసినారు. అధికంగా వచ్చిన భక్తులకు ఏ ఆటంకం లేకుండా సకల ఏర్పాట్లు చేసినారు. ముఖ్యముగా అగ్నిమాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చూసి భక్తులకు అన్ని సూచనలు చేస్తూ వారికి సహకరించినారు.

# ప్రజల గుండెచప్పుడుగా పార్టీ కార్యాలయం పనిచేయాలి

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు ప్రజల గుండెచప్పుడుగా పనిచేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, నక్కల గుంటలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. తదితరులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డివిజన్లో ప్రజలకు ఎవరికైన కష్టం, బాధ ఆపద వస్తే తెలుదేశం పార్టీ నాయకులు మనకు అండగా ఉంటారు అనే భరోసా కల్పించాలన్నారు. 20వ డివిజన్ చాలా పెద్దప్రాంతం. సామాన్య, మధ్యతరగతి, పేద కుటుం బాలు ఎక్కువగా నివసించే ప్రాంతం. ఈ ప్రాంత ప్రజలందరికి ఈ కార్యాలయం ఎప్పుడూ అందు బాటులో ఉండేవిధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇన్‌చార్జ్ కంటే సాయి బాబా, స్థానిక కార్పొ రేటర్ చేజర్ల మహేష్, టిడిపి నాయకులు దారా మల్లి, ఖాదర్ బాషా, ఎంసీ.సుబ్రహ్మణ్యం, దిలీప్ రెడ్డి, రవీంద్రారెడ్డి, గంటా డేవిడ్, పోతురాజు రవి, శ్రీనివాసులు, అన్నంగి రమణయ్య, పిచ్చిరెడ్డి, మాసా శ్రీనివాసులు, తాళ్లూరు సురేష్, నాటకరాణి నవీన్, పాలకుర్తి శ్రీనివాసులు, బాల సిద్ధయ్య, బొమ్మన శ్రీనివాసులు, కోటయ్య, బాబు, పోలయ్య, మల్లి, దారా దయాకర్, కుంభ కిష్టయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, సునీల్, పద్మజా యాదవ్, శాంతి, రమాదేవి, బిజెపి నాయకులు రాజేష్, అల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోవూరులో మెగా జాబ్ మేళ

**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం స్టోబిడి కాలనీ నందు వైకె ఆర్ అండ్ కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సీడాప్ సంయుక్తంగా మంగళవారం రోజున ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ జాబ్ మేళా నందు ఫ్యూజస్ ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్ ప్లస్, కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఫైనాన్స్ ఇంక్లూసిడ్ లిమిటెడ్, వీల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హీరో మోటార్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి తద్వారా ఎంపికైన వారికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని, కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలియజేశారు. ఎస్ఎస్‌సి, ఐటిఐ, డిప్లమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ చదివిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జాబ్ మేళాలో పాల్గొనే యువతి, యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, బయోడేటా సర్టిఫికెట్స్ జెరాక్సులు తీసుకురావలెను అని తెలియజేశారు.

# ప్రజావేదికలో అర్జీలు స్వీకరించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక గ్రీవెన్స్ డే కార్యక్రమంలో టీడీపీ నేతలు పీతల సుజాతా, రెడ్డి సుబ్రహ్మణ్యంలతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై నేతలకు కార్యకర్తలు, ప్రజలు వినతులు అందచేశారు. పలు అర్జీల పై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. మరికొన్ని అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపారు.

# ధర్నాను విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతి రేకిస్తూ స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వ హించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య సోమవారం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను ప్రభుత్వ భరించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును విర మించ కోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించివేస్తూ తెచ్చిన లేబర్కోడ్లను రద్దు చేయాలన్నారు. రాజ్యాంగా దినోత్సవం రోజున చేపట్టే దేశవ్యాప్త ధర్నా కార్యక్రమానికి రైతులు, కార్మికులు, కాంట్రాక్టు వర్కర్లు. వ్యవసాయ కూలీలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు : ఖాజానగర్ నివాసులు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం ఖాజానగర్‌లో ఉన్న గుడిపల్లి కాలువ కల్వర్ట్ కుంగిపోయిన విషయం తెలిసిందె. దీంతో స్థానిక టిడిపి మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కల్వర్టుకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ టిడిపి నాయకులు ఫిరోజ్, సర్దార్, అక్తర్, అహమద్, కాలేషా, రహమాత్ బాష, సందాని, రఫీ, ఖాజా మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరులోనే ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయండి

**- ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్ల మెంటరీ నియోజకవర్గంలో 100పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సహకరిం చాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. సోమ వారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎంపీ వేమిరెడ్డి ఆయన్ను కలిశారు. ఈ సంద ర్భంగా ఆయనకు ఈఎస్ఐ హాస్పిటల్ మార్పుపై విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ కోసం నెల్లూరు హెడ్‌క్వార్టర్ పరిధి లో 2.18 ఎకరాల స్థలం అందుబాటులో ఉంద న్నారు. నెల్లూరుకు కేటాయించిన 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు.. స్థలాభావం అన్న కారణంతో తిరుపతి పార్లమెంటరీ నియోజ కవర్గంలోని వెంకటాచలం మండలం కనుపూరు బిట్–1 గ్రామంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని, నెల్లూరులో భూమి అందుబా టులో ఉన్న కారణంగా ఆసుపత్రిని ఇక్కడే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా తక్కువ స్థలంలోనే ఈఎస్ఐ హాస్పిటల్స్ కట్టిన విషయాలను ఎంపీ డైరెక్టర్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లారు. తిరునల్వేలిలో 2.20 ఎకరాల్లో, యానాంలో 1 ఎకరం విస్తీర్ణంలోనే నిర్మించారన్నారు. తిరుపతి పరిధిలోని శ్రీసిటీలో ఇఎస్ఐ ఆసుపత్రి ఇప్పటికే మంజూరైందని, కృష్ణపట్నం పోర్టులో మరో ఇఎస్ఐ ఆసుపత్రిని ప్రతిపాదించారన్నారు. కాబట్టి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు హెడ్ క్వార్టర్స్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో, భూ విస్తీర్ణం నిబంధనను సడలించాలన్న తన అభ్యర్థనను పరిశీలించి, నెల్లూరులో అందు బాటులో ఉన్న 2.18 సెంట్ల స్థలంలో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి తగిన సూచనలు జారీ చేయాలని కోరారు.

### నిరుపేద విద్యార్థులకు అందుతున్న

# స్కాలర్‌షిప్‌ల వివరాలు తెలియజేయండి : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అర్హతే ప్రమాణాలుగా ఆర్థిక సహాయం, పునరుద్ధరణ అవసరాలతో సహా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌ల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. అందులో భాగంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ నుంచి, ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి స్కాలర్షిప్ల కింద మొత్తం లబ్దిదారుల వివరాలు కోరారు. అలాగే ఈ స్కాలర్షిప్ల ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలవారీగా కేటాయించబడిన, వినియోగించ బడిన నిధులు ఎన్నని ప్రశ్నించారు. స్కాలర్షిప్ల ఆధారంగా విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు, ప్రత్యేకించి ఉపాధి అందించేందుకు ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపట్టిందా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుఖంత మజుందార్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. సామాజి కంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం వివిధ స్కాలర్షిప్ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హత ప్రమాణాలు, అందించిన ఆర్థిక సహాయం, పునరుద్ధరణ అవసరాలతో సహా ఈ పథకాల వివరాలు ఆయా వెబ్సైట్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. అంతేకాకుండా, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, వికలాంగుల సాధికారత విభాగం, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేద విద్యార్థులందరికీ వారి తల్లిదండ్రుల ఆదాయ పరిమితి ఆధారంగా స్కాలర్షిప్లను అందిస్తున్నామని చెప్పారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు : ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ సమావేశాల తర్వాత నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుకి జనిగర్ల నాగరాజు శాలువాతో ఘనంగా సత్క రించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని, పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. జనిగర్ల నాగరాజుకు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రావడంతో తెలుగుదేశం పార్టీ బీసీలకు మంచి గుర్తింపు ఉంటుందని రుజువైందని తెలిపారు. గుడ్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను అందరిని సమన్వయం చేసుకుంటూ, తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో మెజార్టీ వచ్చేలా నాగరాజు పని చేశాడని తెలిపారు. నియోజకవర్గం నా విజయం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు. నియోజకవర్గంలో ఎక్కువగా ఉండే బడుగు బలహీన వర్గాలకు గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి గుర్తింపు రాలేదని విమర్శించారు. కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎప్పుడు బడుగు బలహీన మంచి గుర్తింపు ఉంటుందని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ పదవి, మాలకొండ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి ఇచ్చారని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం పార్టీ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులైన నాగరాజు మాట్లాడుతూ.. ముందుగా నాకు ఈ పదవి రావడానికి కారణమైన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, బిజెపి జనసేన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో నాకు ఇంత గుర్తింపు రావడానికి కారణమైన గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.. గత ఎన్నికల్లో గుడ్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ రావడానికి మరియు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావుని ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో మండల పార్టీ అధ్యక్షులు పనిచేయటం చాలా ఆనందాన్నిచ్చిందని నాగరాజు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చెరుకూరి సూర్యనారాయణ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, పట్టణ, మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**సూర్య మేజర్‌న్యూస్‌కు స్పందన..**

## సంగీత కళాక్షేత్రం నూతన కమిటీ ఎన్నిక



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలంనార్త్ రాజుపాలెం గ్రామంలో నాయి బ్రాహ్మణ, శ్రీ త్యాగరాజ స్వామి కళాక్షేత్రం నందు నూతన కమిటీ ఎన్నిక కొరకు సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం యోగ గురువు మాట్లాడుతూ.. 03/12/2024 తేదీ మంగళవారం కమిటీని ఎన్నుకోవడం జరుగుతుం దని ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు హాజరవుతారని యోగ నేర్చుకోదల చిన వారు 79819 72929 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. కార్యక్ర మంలో ఆలూరు సుధాకరయ్య పొన్నూరు చంద్ర జువ్వలదిన్నె వెంకట సురేష్ పెంద్యాల మాధవ, వెంకటరమణయ్య, ఆరవపాటి వేణు, రమ ణయ్య, సురేష్, శ్రీనివాసులు, సతీష్, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కావలి మండలం బుడంగుంట గ్రామానికి చెందిన సింగంశెట్టి బాలయ్య సోమవారం కలెక్టరేట్ ఎదుట కిరోసిన్ పోసు కొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తమ భూమి విషయం లో వైసీపీ నేతలు అరాచకం సృష్టిస్తున్నారని అధికారులు తగిన న్యాయం చేయడం లేదని ఆరోపించారు. ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్న సమయంలో పోలీసులు అతడిని అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే అతడి వద్దకు చేరుకొని విషయం కనుక్కొని పరిష్కరిస్తామని చెప్పి హాస్పిటల్‌కు తరలించారు.

## నెల్లూరుకి వెళ్లే రోడ్డు గుంతల మయం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని ములుమూడి నుండి నెల్లూరు వైపుకు వచ్చే రోడ్డు మార్గంలో దేవరపాలెం నందు ప్రధాన రహదారి గుంతలను తలపిస్తుంది. వాహనదారులు ఈ రోడ్డుపై రావాలంటే భయపడాల్సి వస్తుందని మరి రాత్రి వేళల్లో ఆ గుంటల్లో నీరు చేరడం వలన ప్రమాదాలకు జరిగే అవకాశం ఉందని రోడ్డ భవనాల శాఖ వారు ఈ రోడ్డుకి ముమ్మరంగా మరమ్మత్తులు చేయించాలని లేక పోతే ప్రజలు చాలా ఇబ్బంది పడతారని వాహనదారులు తెలియజేశారు.

## ఆరోగ్య కేంద్రాలు తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబి ఆఫీసర్ డాక్టర్ ఖాదరవలి సోమవారం మల్లికార్జునపురం, రాజా గారి వీధి పట్టణ ఆరోగ్య కేంద్రాలను కేంద్రాలను పరిశీలించారు. లెప్రసీ టిబి, ఇతర ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించి అన్ని కార్యక్రమాలు నూరు శాతం లక్ష్యాలను సాధించాలని సూచించారు.